keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
సోమవారం 02, అక్టోబర్, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



కాంగ్రెస్ పై అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదు

కేటీఆర్... మీ కంటే నేను భాషను ఎక్కువగా ప్రయోగం చేయగలను. కానీ నాకు ఖమ్మం జిల్లా సభ్యత సంస్కారం అడ్డు వస్తుంది

సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క


# కేటీఆర్... భాష మార్చుకోండి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కేటీఆర్ చదువుకున్న వ్యక్తి, కొంచెం ప్రపంచ జ్ఞానం తెలిసిన వారు, సంస్కారయుక్తంగా మాట్లాడుతారని నిన్న ఖమ్మం వచ్చినప్పుడు ఆశించాం కానీ ఆయన భాష సంస్కార యుక్తంగా లేకపోవడం విచారకరమని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. 150 సంవత్సరాలు నిండిన కాంగ్రెస్ పార్టీ కి వారంటీ లేదంట, ముసలి నక్క ఏం చేస్తుందని కేటీఆర్ మాట్లాడటం ఏం భాష? ఖమ్మం వచ్చి మీటింగ్ పెట్టిన మీరు ప్రజలకు ఏం చేస్తారు? మీ విధానాలు ఏంటి? ఏం చేయబోతున్నారు? చెప్పకుండా అనవసర భాషను ప్రయోగించి సంస్కారం పోగొట్టుకున్నారు. ఖమ్మం పర్యటన చేయడానికి మీకు భయం పట్టుకున్నది అందుకనే విపక్ష పార్టీల నాయకులను పోలీసు లతో ముందస్తు గృహనిర్బంధం చేయించి , నువ్వు ఒక్కడివే




పోలీసుల మధ్యన పర్యటన చేయడం నీకు ఎంత భయం ఉందో కనిపించిందని అన్నారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు వచ్చిన రోడ్డును అడిగితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏం చేసిందో... ఏంటో చెప్పేది. మీరు పాలనలో ఇన్నాళ్లు ఉండి ఉంటే నువ్వు ఖమ్మం రావడానికి ఎద్దుల బండిలో నెల రోజులు పట్టేది. పదేళ్లలో ఒక్క రోడ్డునైనా మీరు బాగు చేశారా? పదేళ్ల పరిపాలనలో




కరుణమ్మ మృతి పట్ల

# మంత్రి పువ్వాడ సంతాపం

# అమృతమూర్తికి అశ్రునివాళి



## కీ॥శే॥ లింగాల కరుణమ్మ గారు

ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజు గారి తల్లి గారైన
శ్రీమతి లింగాల కరుణమ్మ గారు నేడు ది.01.10.2023నాడు అనారోగ్యముతో
మరణించినారని తెలియజేయుటకు చింతిస్తున్నాము..
వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుబూతిని తెలియజేస్తూ...

ముదిగొండ మండల బిఆర్ఎస్ యూత్ వింగ్

# కాంగ్రెస్ దే తెలంగాణ...!

నయవంచక బీఆర్ఎస్ పాలకులను ఓడించేందుకు ప్రజల ఉవ్విళ్లూ

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి

పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటన






పాలేరు, కెరటం న్యూస్ ప్రతినిధి

నయవంచక బీఆర్ఎస్ పాలకులను ఓడించేందుకు ప్రజల ఉవ్విళ్లూరుతున్నారని... పక్కాగా రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు... దీవెనలతో కాంగ్రెస్ పార్టీనే తెలంగాణలో విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చెర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో ఆదివారం పర్యటించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను అందజేశారు. ఆపదలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదని... నిరుద్యోగ భృతి ఊసేలేదని... డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చింది లేదని... దళితులకు మూడు ఎకరాల హామీ నెరవేర్చలేదని... వీటితో పాటు ఇంకా

# కేటీఆర్... భాష మార్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

బహుళ ప్రాజెక్టు ఒకటైన కట్టారా? ప్రజలకు పనికొచ్చే పరిశ్రమలు పెట్టారా? ఇరిగేషన్ ప్రాజెక్టు ఒకటైన పూర్తి చేశారా? ట్రిబుల్ ఐటీ ఏర్పాటు చేశారా? సంపద అంతా ఏం చేశారు? ఎటు పోయిందని ప్రశ్నించారు. గుండు సూది ఉత్పత్తి చేయలేని దేశాన్ని చంద్రమండలానికి రాకెట్లు, శాటిలైట్స్ పంపించి స్థాయికి అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అమెరికాతో సైన్స్ లో పోటీపడి స్థాయికి దేశాన్ని అత్యున్నత స్థానానికి తీసుకెళ్ళింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రపంచం తో పోటీపడే విధంగా కంప్యూటర్ విప్లవం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. అమెరికా అగ్రరాజ్యంలో ఉన్న ఐటీ కంపెనీలకు సీఈవోలుగా నేడు భారతీయులు ఉన్నారంటే దానికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. దేశ సంపద ప్రైవేటు వ్యక్తులకు వెళ్లకుండా కాపాడి, సంపద ప్రజలకు చెందే విధంగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని, దేశంలో భూ సంస్కరణలు తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. మీ లాంటి దొరలు భూములను గుప్పెట్లో పెట్టుకొని ప్రజలను పీడిస్తూ బాంచెన్ దొర అని పీడిస్తుంటే అది కాదు సమాజానికి కావాల్సింది అని భూములను పేదలకు పంచి భూములపై వాటా కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఉత్పత్తి రంగాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లింది కాంగ్రెస్ పార్టీ బ్యాంకులను జాతీయ చేసి గొంగడి వేసుకున్న వారు సైతం బ్యాంకు మెట్ల ఎక్కి రుణాలు పొందే విధంగా చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. 20 సూత్రాలు తెచ్చి పేదల బతుకుల కావలసిన అవసరాలు తీర్చింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే నని తెలిపారు. ఈరోజు దేశం సుభిక్షంగా సైన్స్ మరియు టెక్నాలజీ విద్యా వ్యవస్థలు ఇరిగేషన్ ప్రాజెక్టులు ట్రిబుల్ ఐటీ, సాఫ్ట్వేర్ రంగం అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ వేసిన పునాదులని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మీలాగా నియంతృత్వంగా వ్యవహరించి ఉంటే రాజకీయంగా మీలాంటి వాళ్ళు ఈ దేశంలో పుట్టి ఉండే వారే కాదు, ప్రశ్నించే ప్రజలు ఉండాలి. ప్రజాస్వామ్యం ఉండాలి. అని కోరుకునేది కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చే వినతులు చదివి సమాధానం చెప్పే ధైర్యం ఉండాలి. కానీ, ప్రజల నుంచి వినతులు తీసుకున్న ధైర్యమే లేకపోతే ఎలా కేటీఆర్? అని ప్రశ్నించారు. మీరు చేసిన తప్పిదాల వల్ల ప్రజలు ఆగ్రహం నుంచి తప్పించుకోవడానికి పోలీసులను అడ్డుగా పెట్టుకోవడం సరికాదని అన్నారు. ఈ పది సంవత్సరాల పాలనలో వ్యవస్థలు కూల్చారు. సంస్థలను నాశనం చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ప్రజల ఆస్తులను అప్పనంగా అమ్మేస్తున్నారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న వేలాది ఎకరాలు అమ్ముతున్నారు. అడిగితే కేసులు. ప్రశ్నిస్తే వేధింపులు. ఇదేనా మీ బంగారు పాలన? కేటీఆర్ గారు ఇకనైనా మీ భాష మార్చుకోండి అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదు. మీ భాష మీ ప్రవర్తన ను ప్రజలు గమనిస్తున్నారు.

వచ్చే ఎన్నికల్లో మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణలోని 80 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ను ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు భయపడిపోయి వారంటీ లేదంటున్న కేటీఆర్, బిఆర్ఎస్ పాలకులకే రాష్ట్రంలో ఇక వారంటీ లేకుండా ప్రజలు చేస్తారు. దళితులకు మూడెకరాలు, దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో వారంటీ లేకుండా ప్రజలు చేయబోతున్నారు. ఆరు గ్యారెంటీలు ప్రకటించడానికి ముందే మేధో సంపత్తి కలిగిన కాంగ్రెస్ నాయకత్వం సమిష్టిగా కూర్చొని బడ్జెట్ పై లెక్కలు వేసి లోతైన అధ్యయనం చేసిన తర్వాతనే అమలుకు సాధ్యం కాబట్టే ఆరు గ్యారెంటీలు ప్రకటించాము కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజలకు చెందడానికి ఇష్టపడని బిఆర్ఎస్ పాలకులు కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, టీపీసీసీ సభ్యులు మహ్మద్ జావేద్, రాయల నాగేశ్వరరావు, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ దే తెలంగాణ...!

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నో మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అబద్దాపు మాటలు చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. మళ్లీ అవే మభ్యపు మాటలతో మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొడతామని కలలుగంటున్న బీఆర్ఎస్ పాలకుల కలలు కలలుగానే మిగిలిపోవడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రజానీకమంతా కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడెప్పుడు ఓట్లు వేయాలని ఎదురుచూస్తున్నారన్నారు. ఇంకో రెండు నెలలు ఓపిక పట్టండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలు వంద రోజుల్లోనే అమలు చేసి చూపెడుతుందని తద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందనే భరోసా ఇస్తూ తన పర్యటనను కొనసాగించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# దేశం ఆకలి తీర్చిన హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్‌కు

# భారత రత్న ఇవ్వాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కు భారత రత్న అవార్డు కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి భవన్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎంఎస్ స్వామినాథన్ సంస్మరణ సభ జరిగింది తొలిత స్వామినాథన్ చిత్రపటానికి బొంతు రాంబాబు పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం పట్టణ సభలో బొంతు రాంబాబు , సైన్స్ ఉద్యమ నాయకులు మల్లెంపాటి వీరభద్రం మాట్లాడుతూ స్వాతంత్ర్యం ముందు దేశంలో బెంగాల్ లో ఇతర రాష్ట్రాల లో వచ్చిన భయంకరమైన కరువు తో లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు అని దాని ప్రభావం తో వైద్య విద్య వైపు నుంచి జన్యు శాస్త్రం వైపు పరిశోధనలు ప్రారంభం చేసిన స్వామినాథన్ దశాబ్దాలు సరైన ఆహారం ఉత్పత్తుల లేక దేశ ప్రజలు అకలి తో లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్న సమయం లో ఆహార భద్రత



కోసం హరిత విప్లవ విజయవంతం చేసిన భారత వ్యవసాయ యుగ కర్త డాక్టర్ %మీా% స్వామినాథన్ అని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు లో అతి ముఖ్యమైన గిట్టుబాటు ధర విషయం రైతు తమ పంట సాగుకు చేసిన ఉత్పత్తి ఖర్చు కు 50 శాతం కల్పి మద్దతు ధర నిర్ణయం చేయాలి అని చేసిన సూచన నేటికీ బిజెపి ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు స్వామినాథన్ సిఫార్సు లు అమలు చేయడం కోసం, భారత వ్యవసాయ స్వంతత్ర పరిశోధన వ్యవస్థ పరిరక్షణ కోసం జరిగే రైతు ఉద్యమం స్వామినాథన్ గౌరవమైన నిహాళవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొంతు సమత, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మందడపు రామారావు, బెజవాడ వీరభద్రం సంక్రాంతి నర్సయ్య సంక్రాంతి పురుషోత్తం, గుమ్మా నరిసింహరావు, పైడి పల్లి సాంబ శివరావు , నారికొండ అమరేంద్ర, కామినేని రవి, చిత్తారు మురళి, పారుపల్లి శ్రీనాధ్, ఎస్ డి పాషా, రుద్రాక్షల నర్సింహా చారి, మల్లెంపాటి ప్రసాద్ తోట కృష్ణవేణి,కంసాని మల్లిక, వేదగిరి కళావతి , యనమద్ది రామకృష్ణ ,పాసంగలపాటి చలపతిరావు పాల్గొన్నారు.



# అగ్రిగోల్డ్ డిపాజిట్ దారులకు డబ్బులు చెల్లిస్తాం

## టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

అగ్రిగోల్డ్ బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి డిపాజిట్ దారులకు డబ్బులు చెల్లిస్తామని టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసం నందు తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర నాయకులు కలిసి అగ్రిగోల్డ్ బాధితుల పోరాటానికి అండగా ఉండాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అగ్రిగోల్డ్ బాదితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.బాలమల్లేష్, ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తుల విలువ సుమారుగా రూ.1000 కోట్లు ఉంటుందని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 5 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లించాల్సింది కేవలం 500 కోట్లు మాత్రమేనని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకుని డిపాజిట్ దారులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని 5 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నా ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించడం లేదని ఆవేదనతో అగ్రిగోల్డ్ సమస్యను రేవంత్ రెడ్డికి వివరించారు. అనంతరం టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి డిపాజిట్ దారులకు డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాలమల్లేష్, ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, ఎక్జిక్యూటివ్ సభ్యురాలు నల్లబోలు సునీత, శివకోటి విశ్వా, పిల్లలమురలి గోపి, టి.శ్రీను, వేంపటి కుముద, నంది సుధారాణి, పెద్దోజు నాగరాణి, పి.నరసింహా చారి, శివకోట క్రిష్ణమూర్తి, అంబటి శ్రీనివాస్, డి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కరుణమ్మ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారి తల్లి కరుణమ్మ మృతి పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. వైరా నియోజకవర్గం కొస్టాల గ్రామంలోని వారి నివాసంలో ఉంచిన ఆమె పార్థివదేహాన్ని సందర్శించి ఆమె భౌతికాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు



అర్పించారు. ఆమె ఆత్మకు సంగతిశాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుమారులు లింగాల కమల్‌రాజ్, లింగాల రవి కుమార్ కుటుంబాలను కలిసి ఓదార్చారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో కృష్ణ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, పగడాల నాగరాజు తదితరులు ఉన్నారు.

# సింగరేణిలో ఎంపీ నామ..

# ఎన్నికల నగారా



**అంతా సమన్వయంతో సమైఖ్యంగా ఎన్నికలను ఎదుర్కొందాం**

**ప్రతి బూత్ లో మంచి మెజార్టీ రావాలి**

**గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగొద్దు**

**ఆరు గ్యారంటీలు వారి పాలిత రాష్ట్రాల్లో జాడే లేవు**

**అంతా ఒక్కటిగా కదులుదాం...**

**విజయం సాధిద్దాం**

**సింగరేణి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో వైరా నియోజకవర్గ ఇంచార్జి, ఎంపీ నామ నాగేశ్వరరావు**

కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

రానున్న ఎన్నికలను అంత ఈజీగా తీసుకోవద్దు... అందరూ సమైక్యంగా సమన్వయంతో ఎన్నికల కదన రంగంలోకి దూకి, అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సింగరేణి మండల కేంద్రంలో ఆదివారం పార్టీ మండల నాయకులు , కార్యకర్తల ముఖ్య సమావేశంలో ఎంపీ నామ ముఖ్య అతిధిగా పాల్గొని, మాట్లాడి, ఎన్నికల నగారా మోగించారు.నేనున్నా.. ఏ ఇబ్బందీ లేదు.. అందరం సమన్వయంతో ఐకమత్యంతో ముందుకు సాగి జిల్లాలో అన్ని సీట్లు గెలిపించుకుందామని నామ పేర్కొన్నారు. ప్రతి బూత్ లో మంచి మెజార్టీ వచ్చేలా శ్రమించాలన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ అభ్యర్థి కి ఓటు వేస్తే కేసీఆర్ కు వేసినట్లేనని అన్నారు. ఇంతకుముందు జరిగిన పొరపాట్లు ఈ సారి జరగకుండా చూసుకోవాల న్నారు.రానున్న ఎన్నికలు ఎంతో కీలకమని, క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరూ సైనికుల్లా కలసి కట్టుగా పని చేయాలని ఉద్బోధించారు. ఈ ఐదేళ్లలో ఎన్నడూ కనిపించని వారు ఇప్పుడొచ్చి ఏదేదో మాట్లాడుతున్నారు.. ఆరు గ్యారంటీలు అంటూ ప్రజల్ని బురిడీ కొట్టిస్తున్నారని, వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో వాటి అడ్రస్ లేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణా రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు లో లేవన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం కింద లబ్ది పొందుతూనే ఉన్నారని అన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి కేసీఆర్ సీఎం కావడం చరిత్ర అన్నారు. రైతు బిడ్డగా గ్రామాల్లో కష్టాలు దగ్గరగా చూశాను.. తాగు, సాగు నీరులేక అప్పులతో ఆత్మ హత్యలు పరంపరను ఈ కళ్ళతో చూశానన్నారు . నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా పురోగమి స్తుందన్నారు. రైతు బంధు ఒక చరిత్ర అని, రైతుల ఖాతాల్లో రూ.75 వేల కోట్లను జమ చేయడంఅత్యద్భుతమని పేర్కొన్నారు.ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ దిశా నిర్దేశాన్ని సఫలం చేయా లన్నారు. ఆ రెండు పార్టీల వల్ల అయ్యేదేమీ లేదన్నారు. అందరం మాటల్లో కాకుండా చేతల్లో చూపించి, పార్టీ అభ్యర్థి మదన్ లాల్ ను మంచి మెజార్టీతో గెలిపించు కుందామన్నారు.పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ మదన్ లాల్ గెలుపే పార్టీ గెలుపు అన్నారు. ప్రతి బూత్ లో వచ్చే మెజార్టీనే ఆయా నాయకుల గౌరవం ఇనుమడిస్తుందని, పార్టీ గుర్తింపు లభిస్తుందన్నారు. అంతా ఒక్కటి గా కదులుదా మని మధు, అభ్యర్థి మదన్ లాల్ అన్నారు.పార్టీ మండల అధ్యక్షుడు ఉమా శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ,ఎమ్మెల్సీ తాతా మధు , పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ,రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర రావు ,నాయకులు వాంకుడోత్ జగన్ నాయక్, రావూరి శ్రీను , ముత్యాల సత్యనారాయణ ,తోటకూరి పిచ్చయ్య, వీరన్న ,దుగ్గినేని శ్రీనివాసరావు, ధరావత్ మంగీలాల్ ,జడల వెంకటేశ్వర్లు, నర్సింగ్ శ్రీనివాసరావు, ఉన్న%శీ% వీరేందర్, అడ్డగోడ ఐలయ్య, తోటకూర రాంబాబు, గౌస్ ఉద్దీన్, బత్తుల శ్రీనివాసరావు, పాండ్యా నాయక్ ,రంగారావు జడల వసంత ,హనుమకొండ రమేష్ ,భాగం నాగేశ్వరావు తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు , మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మండల నేతలతో నామ సమీక్ష - దిశా నిర్దేశం**

ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలు, బూత్ లు వారీగా ఎంపీ నామ నాగేశ్వరరావు స్వయంగా సమీక్షించి, ఎన్నికలకు దిశా నిర్దేశం చేశారు.

**భారీ ర్యాలీ లో నామ**

ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు కారేపల్లి లో టాప్ లేని ఎన్నికల రథం పై ఎక్కి, జనాలకు అభివాదం చేసుకుంటూ ముందుకు కదిలారు.భారీ ర్యాలీ కి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నామ పూలమాల వేసి,నివాళి అర్పించారు. ర్యాలీలో మహిళలు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నామ కు ఘన స్వాగతం పలికారు.



# ఖమ్మం ను మెరిసే అద్దంలా చేశాను

### ప్రయివేటు పాఠశాలలకు అండగా ఉంటాను

### ప్రైవేట్ స్కూల్స్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



ఖమ్మం నగరాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన సిటీగా నిర్మిం చడంలో తన శక్తి మేరకు కృషి చేశానని, రాబోవు రోజుల్లో మనందరం కలిసి ఖమ్మం ను మరింతగా అభివృద్ధి చేసుకుందామని, ప్రైవేట్ పాఠశాలలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు ఖమ్మం నగరంలో ప్రైవేట్ స్కూల్స్ అధ్వర్యంలో నిర్మల్ హృదయ స్కూల్ ఆవరణలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఅర్ లాంటి లెజెండరీ ఉద్యమ నేత.. లెజెండరీ ముఖ్యమంత్రి క్యాబినెట్ లో మంత్రి గా ఉండటం నా పూర్వజన్మ సుకృతమని అన్నారు. నేడు ఖమ్మంలో ప్రజలు ఎక్కడ ఉంటే అక్కడ పదుల సంఖ్యలో ఆహ్లాదం పంచే పార్కులు, ఆట ప్రదేశాలు, విశాలమైన్ రోడ్లు ఎర్పాటు చేశామని అన్నారు. ఖమ్మం నగరంలో అనేక చోట్ల పార్కులు, గ్రంథాలయం, ట్యాంక్ బండ్‌లో అనేక ఆహ్లాదకర ప్రదేశాలు, త్రాగునీరు కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ లు, ఓపెన్ జిమ్ లు, ఎన్ ఎస్ పీ కేనాల్ వాకింగ్ ట్రాక్ లు, నూతన బస్ స్టాండ్, సర్దార్ పటేల్ స్టేడియం లో వివిధ ఇండోర్ ఔట్ డోర్ క్రీడా స్టేడియంలు, రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ లు ఇలా అనేక అభివృద్ధి పనులు చేసి మీకు అందించానని గుర్తు చేశారు. బుద్ధిజీవులంతా ఆలోచించాలి. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంకు ఓటు వేసి మళ్ళీ గెలిపించాలని కోరుతున్నా.. ప్రైవేట్ నిర్మల్ హృదయ పాఠశాల మ్యానేజ్మెంట్ సాంబశివా రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవి భారత్ రెడ్డి అధ్వర్యంలో జరిగిన సమ్మేళనంలో సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, కార్పొరేటర్ శ్రీవిద్య నాగరాజు, బత్తుల మురళీ, గొల్లపూడి రామ్ ప్రసాద్, కేశా వీరన్న, ఖమ్మం జిల్లా ట్రస్మా అధ్యక్షులు బొగ్గారపు రాంచందర్ రావు, ట్రస్మా బాధ్యులు టివీ అప్పారావు, సుధాకర్ రెడ్డి, న్యూ విజన్ ప్రసాద్, శెట్టి భాస్కర్, యాదవ్, పవన్, కిషోర్, సందీప్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# మనం చదువుకున్న పాఠశాల దేవాలయంతో సమానం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



మనకు విద్యా బుద్దులు నేర్పి, మనలను ఇంతటి స్థాయిలో ఉంచిన మన పాఠశాల మనకు దేవాలయంతో సమానం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం ఏఎస్ అర్ జూనియర్ కళాశాల, శాంతి నగర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పూర్వ విద్యార్థి, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.. మనం చదువుకున్న బడి.. అమ్మ ఒడి, తెలిసిన గుడి ని ఎప్పుడూ మరచిపోకూడదన్నారు. మనకు ఓనమాలు నేర్పిన పాఠశాలల అభివృద్ధి కోసం మనం తప్పక కృషి చేసి పాఠశాల, కళాశాల అభివృద్ధికి సహకారం అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ సంస్కృతి విదేశాల్లో బాగా ఉందన్నారు. ఒకానకప్పుడు పాఠశాల, కళాశాల శిధిలాస్థలో ఉన్నది.. దాన్ని చూసినపుడు గుండె ఎక్కడో చివుక్కుమన్నది.. దానికి పూర్వ వైభవం తీసుకురావాలని గత ప్రభుత్వ హయాంలో నాడు విద్యా శాఖ మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి గారి దృష్టికి తీసుకెళ్లి నిధులు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. ఆయన కూడా స్పందించి కొంత నిధులు మంజూరు చేశారు. రెండవ సారి ప్రభుత్వం వచ్చాక మంత్రి గా బాధ్యతలు చేపట్టిన అనంతరం దానిపై పూర్తి స్థాయిలో అభివృద్ది చేయాలని ముఖ్యమత్రి కేసీఅర్ దృష్టికి తీసుకెళ్ళి మన ఊరు మన బడి పథకంలో పెట్టీ అభివృద్ది చేసుకున్నామని చెప్పారు. మన ఊరు - మన బడి పథకం ద్వారా శాంతి నగర్ పాఠశాలకు రూ.2.50కోట్లు, రూ.50లక్షలు బల్లాల కోసం ఇచ్చాం.. పువ్వాడ ఫౌండేషన్ ద్వారా అందించామన్నారు. కళాశాలలో నేడు 700 మంది పై చిలుకు విద్యార్థులు చదువు కుంటున్నరని అన్నారు. పాఠశాలలో నేడు 500 మంది విద్యార్థులు ఉన్నారని, ఒకే ప్రాంగణం లో దాదాపు 1200 మంది విద్యార్థులు చదువుకోవడం గర్వంగా ఉందని.. పాఠశాల, కళాశాల కు పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఆ మార్గంలో వెళ్ళినపుడు ఒకలాంటి తెలియని తన్మయత్వం కలుగుతుందని, నేను చదువుకున్న కళాశాల ను చూస్తే గర్వంగా అనిపిస్తుందన్నారు. కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ పువ్వాడ కృష్ణ, టీచర్స్ బోస్ సార్, రాజు సార్, కృష్ణ కుమారి, దొడ్డ వినోద, నాగేంద్రమ్మ, లెక్చరర్స్ నాగభూషణం సార్, అశోక్ బాబు సార్, రామా చార్యులు సార్, రామా రావు సార్, శర్మ, కృష్ణయ్య సార్, కృష్ణ తదితరులను శాలువాతో సత్కరించారు. పూర్వ విద్యార్థి, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు గిరి, అహ్మద్, కలిక్, రాంబాబు , బస్కి నాయక్, భవాని ప్రసాద్, నాయుడు, చంద్ర శేఖర్ , శ్రీనివాస్ రావు, వెంకటేశ్వర్లు, గౌస్, పులిపాటి ప్రసాద్, అమంచి సురేష్ తదితరులు ఉన్నారు.

### ఏఎస్ ఆర్ జూనియర్ కళాశాల, శాంతి నగర్ ప్రభుత్వ పాటశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మంత్రి పువ్వాడ



వనం నాగయ్య, కెరటం న్యూస్

**పుత్రోత్సాహము** తండ్రికి పుత్రుడు జన్మించినపుడు పుట్టదు..జనులా పుత్రుని కనుగొని పొగడగ.. పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ.. కుమారుడు పుట్టగానే తండ్రికి సంతోషం కలుగదు.. ప్రజలు, సమాజం ఆ కుమారుని మెచ్చిన రోజుననే నిజమైన సంతోషం కలుగుతుంది అని ఈ సుమతీ శతకంలోని వాక్యాల సారంశం.. సరిగ్గా ఇదే ఆనందం పొందుతున్నారు 8ఏండ్ల చిన్నారి హేమంత్ తల్లిదండ్రులు. నిండా 8ఏండ్లు కూడా లేని ఆ చిన్నారి ఏకంగా గోవాలో జరిగిన ఆలిండియా యోగా నేషనల్ చాంపియన్ షిప్ 2023లో తన సత్తా చాటడమే కాకుండా జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ దక్కించుకుని అరుదైన రికార్డు సృష్టించాడు. అంత చిన్న వయసులో యోగాలో పాల్గొనడమే కాకుండా తన ప్రతిభతో న్యాయ నిర్ణేతలను మంత్ర ముగ్దులను చేశాడు. ఇంతకూ ఎవరా చిన్నారి, ఏంటా కథ తెలుసుకోవాలంటే ఒకసారి కెరటం న్యూస్ దినపత్రిక కథనం చదవాల్సిందే...

# యోగా ఛాంపియన్
# గంటా హేమంత్



- యోగాలో సత్తా చాటిన 8ఏండ్ల చిన్నోడు..
- హేమంత్ ప్రతిభకు జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్
- గోవా వేదికపై అవార్డు అందుకున్న లచ్చగూడెం బాలుడు
- ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ కీర్తిని జాతీయ స్థాయిలో రెపరెపలాడిరచిన బాలుడు

## గూడెం టూ గోవా..

ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన ప్రభుత్వ అధ్యాపకుడు గంటా చిన్న కృష్ణ, త్రివేణి దంపతులకు శివసాయి, హేమంత్ అనే ఇద్దరు చిన్నారులున్నారు. వీరిద్దరూ ఖమ్మంలోని పాత మమత మెడికల్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్లో చదువుతున్నారు. శివసాయి 6వ తరగతి కాగా, హేమంత్ 3వ తరగతి చదువుతున్నారు. కాగా హేమంత్ తండ్రి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లెక్చరర్ కావడంతో పాటు అతనికి యోగాపై ఆసక్తి ఉండేది. ఆయనలోని తపన తన చిన్న కుమారుడు హేమంత్‌కు యోగాపై పట్టు సాధించేందుకు అవకాశం ఏర్పడిరది. ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ యోగా టీచర్ ఝాన్సీ ద్వారా హేమంత్‌కు శిక్షణ ఇప్పించడంతో అతి చిన్న వయసులోనే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. భారతదేశ వ్యాప్తంగా ఒకొక్క రాష్ట్రం నుండి ఐదుగురు చిన్నారుల చొప్పున పోటీకి సెప్టెంబర్27న గోవాలో జరిగిన జాతీయ స్థాయి చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే అక్కడ జరిగిన 8నుండి 15ఏండ్ల వయసున్న బాలుర కేటగిరీలో పద్మ పద్మాసనం యోగాను ప్రదర్శించి తన ప్రత్యర్థులకు దీటుగా ఉత్తమ ప్రతిభ కనబర్చి హేమంత్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఫలితంగా సిల్వర్ మెడల్‌ను సాధించాడు. అత్యంత చిన్న వయసులో సిల్వర్ మెడల్ సాధించిన బాలుడిగా రికార్డు సృష్టించాడు.

## ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ కీర్తిని జాతీయ స్థాయిలో రెపరెపలాడిరచిన వైనం..

ఖమ్మంలోని ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్‌కు చెందిన 8ఏండ్ల చిన్నారి హేమంత్‌కు ఆలిండియా యోగా నేషనల్ చాంపియన్ షిప్ 2023లో సిల్వర్ మెడల్ దక్కడంతో ఖమ్మంలోని ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ మేనేజ్‌మెంట్‌కు, యోగా టీచర్ ఝాన్సీకి పలువురు ప్రముఖులు తమ అభినందనలు తెలిపారు. చాంపియన్‌గా నిలిచిన హేమంత్‌కు, ఆయన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాబోవు రోజుల్లో యోగాపై హేమంత్ మరింతగా పట్టు సాధించి అంతర్జాతీయ స్థాయికి చేరుకోవాలని పలువురు ఆకాంక్షించారు.



# మిర్చి రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

- దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖాధికారులు సర్వే చేయాలి
- సీపీఎం జిల్లా నేత భూక్యా వీరభద్రం
- మిర్చి పంటలు పరిశీలించిన బృందం





**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి మిర్చి పంట సాగు చేస్తున్న రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని వైరస్ మరియు గుబ్బ రోగం సోకి చేతికొచ్చిన పంట నష్టం జరిగిందని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దెబ్బ తిన్న మిర్చి పంట రైతులకు తగిన స్థాయిలో నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని పాటిమిద్దిగుంపు, చీమలపాడు, బాజు మల్లయ్య గూడెం, రేలకాయలపల్లి చెందిన మిర్చి రైతుల పంటలను సిపిఎం బృందం పర్యటించి పరిశీలించారు. రైతులు ఎకరానికి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టారని ఇంత నష్టం జరిగినా ఇప్పటివరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వ్యవసాయ శాఖ స్పందించలేదని ఆయన ఆరోపించారు, మిర్చి రైతులను ప్రభుత్వాలు ఆదుకోకపోతే అప్పుల భారంతో ఆత్మహత్యలు పాల్పడే ప్రమాదం ఉందని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి దెబ్బతిన పంటలను సర్వే నిర్వహించి కనీసం ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని భూక్యా వీర భద్రం డిమాండ్ చేశారు. మిర్చి రైతుల పట్ల ప్రభుత్వాల వైఖరి మార్చుకొని సానుకూలంగా స్పందించాలని కోరారు. ప్రభుత్వాలు స్పందించక పోతే సిపిఎం ఆధ్వర్యంలో మిర్చి రైతులను సమీకరించి ఆం దోళన పోరాటాలు చేస్తాం ఆయన తెలిపారు. సిపిఎం బృం దంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు వజ్జా రామా రావు, మాజీ సర్పంచ్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ధరావత్ సైదులు నాయక్, మండల కమిటీ సభ్యులు యనమనగళ్ళ రవి, వల్లబోయిన కొండలరావు,బానోతు భావ్ సింగ్ నాయక్, సురపాక సర్వయ్య తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షులు మాళోత్ శోభన్ నాయక్, సీని యర్ నాయకులు యెర్రిపోతుల భద్రయ్య, మన్నెం బ్రహ్మ య్య, మిర్చి రైతులు చందావత్ కోటి, రంగు రాములు, కేళోతు బిక్షపతి, రంగు శ్రీను, వెంకన్న, గుగులోతు బింజా, భూక్యా రాములు బానోతు లాలు తదితరులు పాల్గొన్నారు.



కమల్‌రాజ్ మాతృమూర్తి మృతికి

## నామ నివాళి, సంతాపం

- కమల్‌రాజ్‌కు పరామర్శ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:**

**వైరా మండలం** కొస్టాల స్వగ్రామంలో ఈరోజు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ మాతృమూర్తి లింగాల కరుణమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఆమె మృతదేహాన్ని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌తో కలసి సందర్శించి, మృతదేహానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాలర్పించి, సంతాపం తెలిపారు. లింగాల కమలరాజ్‌ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చి, భరోసా కల్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని , నామ దైవాన్ని ప్రార్థించారు. నామతో పాటు రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, వైరా నియోజకవర్గ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్, తదితరులు ఉన్నారు.

**ఖమ్మంలో పరామర్శ..:**

ఖమ్మం నెహ్రూ నగర్ లో ఇటీవల మృతి చెందిన ప్రముఖ రిటైర్డ్ లెక్చరర్ సీహెచ్ రాజారావు కు ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళి అర్పించి, సంతాపం తెలిపారు. రాజారావు చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు) ఆధ్వర్యంలో

## అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:**



తెలంగాణ గవర్నర్ ఎమ్మెల్సీ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులను సిఫారసులను. తిరస్క రించినందుకు తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు) రాష్ట్ర కమిటీ హైదరాబాదు రాష్ట్ర అధ్యక్షుడు కూకట్పల్లి మార్కెట్ చైర్మన్ కూతాడి రాములు ఆదేశాల మేరకు తెలంగాణ ఎరు కల సంఘం (కుర్రు) ఖమ్మం జిల్లా కమిటీ ఖండిస్తు జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టరు. అనం తరం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. టి.వై.ఎస్ ఖమ్మం జిల్లా ముఖ్యుల కమిటీ సమావేశంలో సహకార సంఘం సొసైటీ బుక్స్ అందజేయడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు గాని, ఏ పాలకులుగాను, ఎరకల ప్రజలని పట్టించుకోని దాఖలాలు లేవు. తెలం గాణ వచ్చిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట చంద్రశేఖర రావు గుర్తించి బడుగు బలహీన వర్గాలని గుర్తించి ఎరుకల ప్రజల కోసం రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగ పరంగా, ఆర్థిక పరంగా చైతన్యం రావాలని తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు) రాష్ట్ర వ్యవస్థాపకుడు మాజీ శాసనసభ్యులు కుర్ర సత్యనారాయణ ను ఎమ్మెల్సీ గవర్నర్ కోటాలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గంలో తీర్మానం చేసి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గవర్నర్ కార్యాలయానికి పంపియడం జరిగినది. దీనిని బిజెపి ప్రభు త్వం తెలంగాణ గవర్నర్ ఎమ్మెల్సీ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులను సిఫారసులను. తిరస్క రించినంది. బిజెపి ప్రభుత్వం తెలంగాణలో ఉన్న గిరిజన ఆదివాసులను చిన్నచూపు చూ స్తూ కీలుబొమ్మగా చూడద్దాని ఖండించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఖమ్మం నల్లగొండ జిల్లాల ఇన్చార్జి కోనేటి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్యాపేట జిల్లా ఇన్చార్జి రాయపుర వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వెలుగు ఉపేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టబంతి వెంకట్ రమణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంగిడి బిక్షం, జిల్లా ఉపాధ్యక్షుడు అంగిడి ఉపేందర్, మాదగాని గాంధీ, కోశాధికారి వెలుగు శీను, ఎరుకల మహిళా సంఘం అధ్యక్షురాలు పుట్ట బంతి మంగమ్మ, జిల్లా కార్యదర్శిలు నల్లగొండ వెంకన్న, అంగిడి రామకృష్ణ, అంగిడి స్వామి, అంగిడి మల్లయ్య, అంగిడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ముందుగానే గాంధీ జయంతి




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

గాంధీ జయంతి సందర్భంగా త్రివేణి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గాంధేయ మార్గం అందరికీ అనుసరణీయమని సత్యము అహింసలతో మానవ జీవితం పరిపూర్ణమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునందుకొని పాఠశాల ఆవరణలో పాఠశాల చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని పాఠశాల ఎన్సిసి క్యాడేట్లు నిర్వహించారు. పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు త్రివేణి పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

